తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
07 డిసెంబర్ 2024
పేజీలు : 08





## ఆలయాల అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఆలయాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం రాత్రి భూపాలపల్లి పట్టణంలోని కృష్ణకాలనీ, సుభాష్ కాలనీలలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. ముందుగా కృష్ణకాలనీలో రూ.5 లక్షలతో పోచమ్మ గుడి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సుభాష్ కాలనీలో రూ.20 లక్షలతో రామాలయం టెంపుల్ బ్యాలెన్స్ వర్క్స్, రూ.5 లక్షలతో పోచమ్మ దేవాలయ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఎంతో నమ్మకంతో ఆలయాలకు వెళ్తుంటారని, వారికి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఉండేందుకు గాను నిధులు మంజూరు చేయించి, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని ఆలయాలకు నిధులు మంజూరి చేయించి అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర కొమురయ్య, ముంజాల రవీందర్, దాట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం నిర్వాసితులకు పరిహారం ఏమైంది?

- మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు విజయోత్సవాలు ఎందుకు
- బీఆర్ఎస్ యుద్ధం చేస్తనే రైతు భరోసా ఇస్తామంటుండ్లు
- సన్న వడ్లకే కాదు అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**కాటారం డిసెంబర్ 6( జనం సాక్షి) :** ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తిని లేదని నిరూపించుకునేందుకు పాలకులు అనేక ప్రయత్నాలు చేస్తున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లో బాగంగా శుక్రవారం కాటారం మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం నిరసన కార్యక్రమం భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజల్లో అసంతృప్తినెలకొందని, ఓ వైపు ప్రజలు తిరుగబడుతుంటే ప్రజల్లో తమపై విశ్వాసం ఉందని చాటిచెప్పుకునేలా సభలు నిర్వహిస్తూ జనాలను తరలిస్తున్నారని ఆయన విమర్శించారు. అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోప్రజలకు ఏం చేశారని విజయోత్సవాలు చేసుకుంటాండ్లో సమాధానం చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీల్లో మహిళలను, రైతులను, నిరుపేదలను మోసం చేసినట్లే విద్యార్థులను, యువతను దగా చేశారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. మానిఫెస్టో కమిటి చైర్మన్గా 420హామీలకు రూపకల్పన చేశామని గొప్పలు చెప్పుకునే మంథని ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో ఏ ఒక్క పథకం అమలు చేయలేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు కేసీఆర్ ప్రభుత్వం సరైన పరిహారం ఇవ్వలేదని, తాము అధికారంలోకి వస్తే ఎక్కువ పరిహారం ఇప్పిస్తామని మానిఫెస్టోలో పొందుపర్చిన మంథని ఎమ్మెల్యే అధికారంలోకి రాగానే ఆ హామీని మర్చిపోయాడని ఆయన ఎద్దేవా చేశారు. కనీసం భూనిర్వాసితుల ఊసే ఎత్తడం లేదన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే ఫార్మాసిటీలు లేకుండా చేస్తామని చెప్పి ఈనాడు ఫార్మా సిటీల కోసం స్వయంగా ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే రైతుల భూములు లాక్కునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన వివరించారు. పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందుకేనా విజయోత్సవ సంబరాలు నిర్వహించుకుంటున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, రౌడీలుగా చిత్రీకరించడం అలవాటుగా మారిందని, అలాంటి కేసులకు భయపడేది లేదన్నారు. ఇన్నాళ్లు పోలీసులు బీఆర్ఎస్ మిగతా 2లో..

# వ్యాసరచన పోటీల్లో జిల్లా తృతీయ బహుమతి పొందిన కీర్తన

- మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ఉప్పరపల్లి హైస్కూల్ విద్యార్థి కీర్తన కు సత్కారం
- గైడ్ టీచర్లు పిన్నింటి బాలాజీ రావు, గజవెల్లి సుందర్ లను అభినందించిన మంత్రి, కలెక్టర్
- కీర్తన స్పీచ్ కు ఫిదా అయిన మంత్రి,కలెక్టర్



**చెన్నరావు పేట,డిసెంబర్ 06(జనం సాక్షి) :** ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాలలో భాగంగా జిల్లా విద్యాశాఖ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి,వరంగల్ జిల్లా స్థాయి తృతీయ బహుమతి పొందిన ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి రెడ్డబోయిన కీర్తనను అటవీ,పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి సర్టిఫికెట్, మెమెంటో తో సత్కరించారు. కీర్తనను ప్రోత్సహించిన గైడ్ టీచర్లు పిన్నింటి బాలాజీ రావు, గజవెల్లి సుందర్ లను అభినందించారు.గత ఆదివారం రోజు ప్రజా పాలన,ప్రజా విజయోత్సవం సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి పోటీలలో సీనియర్ విభాగంలో చెన్నారావుపేట మండల ప్రథమ స్థానాన్ని పొందిన ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కీర్తన అదే రోజు సాయంత్రం జరిగిన జిల్లా స్థాయి పోటీలలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తృతీయ స్థానాన్ని పొందిందని హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు. సర్టిఫికెట్, బహుమతి ప్రధాన కార్యక్రమం వరంగల్ ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారని తెలిపా రు. బహుమతి ప్రధాన కార్యక్రమంలో కీర్తన తన ఉపన్యాసం తో మంత్రిని, కలెక్టర్ ను ఇతర ఉన్నతాధికారులను ఫిదా చేశారు. వరంగల్ అభివృద్ధికి చేపట్టవలసిన చర్యలను గురించి చక్కగా వివరించారు. మండల స్థాయి పోటీలలో నీవే సీఎం అయితే ఏం చేస్తావు? అన్న అంశం పైన, జిల్లాస్థాయి పోటీలలో వరంగల్ అభివృద్ధికి నీవైతే ఏం చేస్తావు? అంశం పైన ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కీర్తనను గైడ్ టీచర్లు పిన్నింటి బాలాజీ రావు, గజవెల్లి సుందర్ లను మంత్రి కొండా సురేఖతో పాటు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, డిఈఓ జ్ఞానేశ్వర్, జి సి డి ఓ కొల్లూరి ఫ్లోరెన్స్,ఏ ఎం ఓ ఉండ్రాతి సుజన్ తేజ,సి ఎం ఓ కె సుభాష్, జిల్లా విద్యాశాఖ ఎంఐఎస్ అండ్ ప్లానింగ్ అధికారి టి. విజయకుమార్, డిసిఇబి జిల్లా కార్యదర్శి గారె కృష్ణమూర్తి, వరంగల్ తహసిల్దార్ నాగేశ్వరరావు, డిపిఆర్ఓ,ఇతర జిల్లా ఉన్నతాధికారులు అభినందించారు.

# ఇందిరమ్మ రాజ్యమా.. పోలీస్ రాజ్యమా..?

### బిఆర్ఎస్ నాయకులు




**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 06(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో అక్రమ అరెస్టుల రోజులు నడుస్తున్నాయని బిఆర్ఎస్ నాయకులు ఎద్దేవా చేశారు. మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావుని, పాడి కౌశిక్ రెడ్డిని అక్రమంగా చేసిన అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. తెలంగాణలో రాక్షస పాలన సాగుతుందని, రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ఉన్న పథకాలను నిలిపివేస్తూ, ప్రశ్నించే నాయకులను అక్రమంగా అరెస్టులు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో సాధించామన్న ఆనందపడుతుంది. కానీ ఖబర్దార్ ప్రజలు మిమ్మల్ని పరిగెత్తించే రోజు దగ్గరలోనే ఉంది అని టిఆర్ఎస్ నాయకులు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఎస్సై లక్ష్మణ్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం జరిగింది, అరెస్టు అయిన వారిలో దుర్గం రమణయ్య మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఏటూరునాగారం, పోరిక విజయ్ రామ్ నాయక్ మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ములుగు జిల్లా, బిఆర్ఎస్ పార్టీ యువజన జిల్లా అధ్యక్షులు కోగిల మహేష్, మాజీ ఎంపిటిసి గొర్రె సమ్మయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ బైకాని సాగర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాదం సాగర్, బోసాబోయిన రమేష్ తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

● జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**చింతలమానేపల్లి మండలం డిసెంబర్ 6 (జనం సాక్షి) :** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు.శుక్రవారం జిల్లాలోని చింతలమానేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారంగా సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని, సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా కొనుగోలు చేసి నిలువ చేసే సంచుల పై వేరువేరు గుర్తులు ఉంచాలని తెలిపారు. రైతులు తాలు, దుమ్ము, తేమ శాతం లేకుండా పూర్తిగా ఎండిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని, గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచమని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి సమగ్ర ఇంటింటి కుటుంబ



సర్వే నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని, నిర్ణీత సమయంలోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. తాసిల్దార్ మునవర్ షరీఫ్ కార్యాలయ భవనం చాలా ఇరుకుగా ఉందని, వర్షాకాలంలో కురుస్తుందని, తాసిల్దార్, ధరణి భవనం పూర్తికాక, అసంపూర్తిగా ఉందని, చాలా చిన్నగా నిర్మించారాణి పలు సమస్యలపై కలెక్టర్ గారికి దృష్టికి తీసుకువచ్చారు. దానికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యాలయానికి వివిధ పనులను నిమిత్తం వచ్చే వారి పట్ల గౌరవంగా మెలగాలని, దరఖాస్తులను నిర్ణీత గడువులోగా నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాసిల్దార్ కార్యాలయంలో సందర్శనకు వచ్చిన కలెక్టర్ ను ఆయా గ్రామ ప్రజలు వారి వారి సమస్యలు తెలుపగా, త్వరలోనే మీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మండల కేంద్రంలోని రామగోని నీల గౌడ్ సమస్య తెలుపుతూ, మండల నాయకులకు, అధికారులు వ్యత్యాస పలుకుతూ, నేను గీత కార్మికుడైన నా పెన్షన్ నిలిపివేశారని కలెక్టర్ కు విన్నవించుకున్నారు. త్వరలోనే మీ పెన్షన్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మండల ప్రజలు ఇచ్చిన వినతుల పై, వివరణ కావాలని ఎంపీడీవో, తాసిల్దారును ఆదేశించారు. మండలంలోని రవీంద్రనగర్-1 లో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. రైతులు తమ ధాన్యాన్ని దళారీలకు విక్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకుని మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి బిక్కు, సహకార రిజిస్ట్రార్ రబ్బాని, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట ప్రసాద్, ఎస్సై ఇస్లావత్ నరేష్, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం నిర్వాసితులకు పరిహారం ఏమైంది?

పార్టీకి వత్తాసు పలుకుతున్నారని ఆరోపణలు చేశారని,కానీ కాటారంలాంటి ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పితేనే పోలీసులు ఫిర్యాదులు తీసుకునే పరిస్థితులు నెలకొన్నాయని ఆయన అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుంటే సంక్రాంతికి రైతు భరోసా ఇస్తామంటూ ప్రకటించారని అన్నారు. రైతు బంధు తీసేసి రైతులకుతీరని అన్యాయం చేశారన్నారు. కేవలం సన్నరకం వడ్లకే బోనస్ ప్రకటించిన ప్రభుత్వం మిగతా పంటలు సాగు చేసేవాళ్ళు రైతులు కారా అని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలోని అనేక ప్రాంతాల్లో మిర్చి, పత్తితో పాటు రకరకాల పంటలు సాగు చేస్తుంటారని, అలాంటి వాళ్లకు సైతం బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుబంధు ఇస్తే అన్ని రకాల పంటల సాగుకుఉపయోగించుకునే వారని, కానీ కేవలం సన్నవడ్లకు ఇవ్వడంతో రైతులకు నష్టమేనని ఆయన అన్నారు. ప్రజల్లో తమ ప్రభుత్వంపై వ్యతిరేకత లేదని వందల కోట్లు పెట్టి సభలు పెడుతున్నారని, ఆనాడు ఈ ప్రాంతంలో బహిరంగ సభ పెట్టి ప్రజలు తెలంగాణ కోరుకుంటలేరని చెప్పేలా ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డితో సభ పెట్టించారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై కాంగ్రెస్ ప్రజావంచన దినాలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఏ వర్గాన్ని వదలకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, ఇప్పటి వరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయని ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నయవంచన ప్రభుత్వంపై పోరాటం చేసి మెడలు వంచాలని, లగచర్ల, నిర్మల్ తరహాలో ప్రజల తిరుగుబాటు తప్పదని ఆయన స్పష్టం చేశారు.

## మందుబాబులకు వారం రోజుల జైలుశిక్ష

● మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ

**మంచిర్యాల టౌన్, డిసెంబర్ 6 (జనంసాక్షి) :** మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 18 మందిని శుక్రవారం న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు ట్రాఫిక్ సిఐ సత్య నారాయణ తెలిపారు. న్యాయమూర్తి కె.నిరోషా గారు 8 మందికి వారం రోజులు జైలు శిక్ష ,అలాగే 10 మందికి ట్రాఫిక్ విధులు నిర్వహించాల్సిందిగా శిక్షా విధించారని తెలిపారు . వాహనదారులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలను నడపాల్సిందిగా తెలిపారు.

## దేశీ దారు మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 6 ( జనం సాక్షి) :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణానికి చెందిన ఇమ్రాన్ నజీర్ బేగ్ శుక్రవారం అక్రమ దేశదారు మద్యమును విక్రయిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. మహారాష్ట్ర నుంచి అక్రమంగా నిషేధిత దేశదారు మద్యాన్ని తీసుకువచ్చిన 198 దేశి దారు బాటిళ్లు (90 ఎం.ఎల్) ను స్వాధీన పరుచుకున్నారు. ఈ మేరకు సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# రాజ్యాంగమే ఈ దేశానికి రక్ష

● అంబేద్కర్ వర్ధంతి సభలో వక్తలు





**పర్వతగిరి, డిసెంబర్ 06 (జనం సాక్షి) :** పర్వతగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద ఈరోజు అంబేద్కర్ వర్ధంతిని పర్వతగిరి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం ఆర్ పి ఎస్ .జిల్లా అధ్యక్షులు మరియు ఎం ఎస్ పి జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ, విశిష్ట అతిదులుగా కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపులింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ పర్వతగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిన్నింటి సునీల్ రావు ఆర్ కే ఘనపూరం అడ్వకేట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయిలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా ధర్మయ్య పర్వతగిరి అంబేద్కర్ సంఘం నాయకులు అర్షం దర్గస్వామి బరిగేల వెంకటేశ్వర్లు బోట్ల చిన్న వెంకటేశ్వర్లు సింగారపు రమేష్ చిన్నపెల్లి శ్రీనివాస్ బొట్ల మధు బోట్ల శ్రీకాంత్, జిల్ల అనీల్ కృష్ణ, ఇతర అంబేద్కర్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

పర్వతగిరి మండలకేంద్రంలో కల్లెడ గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకుని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ కు పాలాభిషేకము చేసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం యూత్ అధ్యక్షులు చినపాక శ్రీకాంత్ మాట్లాడుతూ డిసెంబరు 6న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 68 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది అన్నారు.

**భీమదేవరపల్లి, డిసెంబర్ 06 (జనం సాక్షి) :** బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలతో కూడిన రాజ్యాంగం అనుసరించడం వల్లనే నేడు భారతదేశం ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతున్నదని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు ఒడితల సతీష్ బాబు పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బస్టాండ్ కూడలి వద్ద శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సతీష్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచన అంబేద్కర్ తోనే సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎం సుధీర్ కుమార్,ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టింపెల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ కొలుగురి రాజు, ఆదరి రవీందర్, ఊస కోయిల ప్రకాష్, అంబేద్కర్ సంఘం నాయకులు ద్యాగల సారయ్య,చెప్పాల ప్రకాష్ ఖండే సుధాకర్, తూముల సదానందం, అంబాల చక్రపాణిమాదుగుల అశోక్, గజ్జల రమేష్,సిద్దు మల్ల రమేష్,రేణికుంట్ల బిక్షపతి, పుల్ల స్వామి, మాదుగుల సంపత్, తదితరులు పాల్గొన్నారు

**ఏటూరునాగారం, డిసెంబర్ 06 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలను శుక్రవారం జాతీయ తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో దళిత ప్రజా సంఘాలు ఘనంగా నిర్వహించారు. జాతీయ తెలంగాణ మాలమహానాడు దళిత సంఘాల ఆధ్వర్యంలో




ఏటూరునాగారం లో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వర్ధంతి కార్యక్రమంలో జాతీయ తెలంగాణ మాల మహానాడు నాయకులు, దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు పాల్గొని అంబేద్కర్ కి నివాళులర్పించిన జాతీయ మాల మహానాడు రాష్ట్ర నాయకులు గంపల శివకుమార్, దళిత సంఘాల నాయకులు నామ కరం చందు గాంధీ, చెన్నూరి బాలరాజు,వేల్పుల సమ్మక్క, మాజీ ఎంపీటీసీలు బెడిక రమేష్, వావిలాల నరసింహారావు తదితరులు పాల్గొని అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాధికార పోరాటం చేయాలి అన్నారు. కార్యక్రమంలో జాతీయ తెలంగాణ మాల మహానాడు నాయకులు దళిత ప్రజాసంఘాల నాయకులు గంపల శివకుమార్, నమ కరం చందు గాంధీ, చెన్నూరి బాలరాజు,వేల్పుల సమ్మక్క, మాజీ ఎంపీటీసీలు, బెడికె రమేష్, వావిలాల నరసింహారావు, గద్దల నవీన్, కర్రీ రవికుమార్, సునార్కాని శ్యాము తదితరులు పాల్గొన్నారు.

## లక్నవరం యాసంగి సాగు 4150 ఎకరాలు

◆ కె నారాయణ ఈ ఈ నీటిపారుదల శాఖ



**గోవిందరావుపేట, (జనంసాక్షి):** మండలంలోని లక్నవరం చెరువు యాసంగి సాగును 4150 ఎకరాలుగా నిర్ధారించడం జరిగిందని జిల్లా నీటిపారుదల శాఖ ఈఈ కె నారాయణ తెలిపారు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో లక్నవరం చెరువు రబీ తైబందీ విషయమై రైతులతో నీటిపారుదల శాఖ మరియు వ్యవసాయ శాఖ అధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రొటేషన్ పద్ధతి ప్రకారం నరసింహుల 1 మరియు నరసింహుల 2, శ్రీరామ్ పతి కాలువల క్రింద ఉన్న ఆయకట్టు 4150 ఎకరాలను ప్రకటించడం జరిగింది అన్నారు. సమావేశంలో రైతులందరూ మరియు అధికారులతో కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది.అలాగే కాలువల మీద మోటార్ల ద్వారా అక్రమ సాగు నిషిద్ధం. అలా మోటర్ల ద్వారా అక్రమ సాగు చేస్తే అట్టి మోటార్లను సీజ్ చేయడంతో పాటు కేసులు కూడా పెట్టబడును ఈ కార్యక్రమంలో డిఈఈ సిహెచ్ శ్రీనివాస్ , MAO జితేందర్ రెడ్డి , ఏఈఈలు క్రాంతి కుమార్, ఉపేందర్ రెడ్డి, అర్షద్, దీపక్ రైతులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని సన్మానించిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ



**నర్సంపేట, డిసెంబర్ 6 (జనంసాక్షి) :**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆన్లైన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి ఆశీస్సులతో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన తుమ్మలపెల్లి సందీప్, తోపాటు వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన పొదిల్ల నరేష్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, ఖానాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలగందుల రాజు, దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, చెన్నారావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, శుక్రవారం నాడు నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించిన వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పర్వతమ్మ .ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కోతి మమత, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇస్లావత్ పద్మబాయి, తూటి పావని, బుర్రి సునీత, నెక్కొండ బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారపు శిరీష, సిటీ ప్రధాన కార్యదర్శి బాణాల ప్రసన్న, నల్లబెల్లి మండల అధ్యక్షులు చెల్పూరి జ్యోతి, ఖానాపూర్ మండల అధ్యక్షులు మందడపు పార్వతి, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బండి పద్మ, నెక్కొండ మండల అధ్యక్షులుతాటిపర్తి నాగేంద్రమ్మ, దుగ్గొండి మండల ఉపాధ్యక్షులు రాజమల్లు సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## పండ్లు పంపిణీ

**బోథ్, డిసెంబర్ 06(జనంసాక్షి):**రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూన్న రోగులకు మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎల్క రాజు,మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి,లక్ష్మణ్,సోమన్న,అమృత్,ఉషాన్న,రవి,రమేష్,ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఎంఎల్ఏను కలిసిన అయ్యప్ప మాలదారులులి

బోథ్ డిసెంబర్ 06(జనంసాక్షి)బోథ్ మండల అయ్యప్ప మాలదారులు శుక్రవారం బోథ్ శాసన సభ్యులు జాదవ్ అనిల్ ను కలిశారు.మండల కేంద్రంలోని జరుగబోయే అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి ఆహ్వానించినట్లు తెలిపారు.. కార్యక్రమం మాలదారులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి వేడుకలు



**పెద్దవంగర, డిసెంబర్ 06(జనంసాక్షి):**పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి,ఆదేశాల మేరకు.శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో.భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కం 68 వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించిన ముద్దసాని సురేష్ ఈ సందర్భంగా ముద్దసాని సురేష్ మాట్లాడుతూ. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని సామాజిక దేశానికి విస్తృత రాజ్యాంగం అందించడానికి చేసిన కృషి మరువలేనిదని, అంబేద్కర్ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, అంబేద్కర్ పోరాటం లక్షల మందిలో స్ఫూర్తి నింపిందని అన్నారు, మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనపురం శ్రీనువాస్, మండల బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ జాను, మార్కెట్ డైరెక్టర్ బానోత్ గోపాల్ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దల ఉప్పలయ్య, దుంపల ఉప్పలయ్య, దంతలపెల్లి ఉపేందర్, జాటోత్ వెంకన్న,బానోత్ వెంకన్న,బోనగిరి లింగమూర్తి,చిలుక సంపత్,అంజయ్య దేవా,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల అదనపు తరగతి గదిని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



నెరడిగొండ డిసెంబర్6(జనంసాక్షి): మంచి వాతావరణంలో విద్యార్థులు శ్రద్ధతో చదువుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం రోజున మండలంలోని వెంకటపూర్ గ్రామంలో ఎంపీపీఎస్ పాంశాల మరమ్మతులు,నూతన అదనపు తరగతి గదిని రూ. 17.70 లక్షలతో నిర్మించారు.బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని రేపటి భవిష్యత్తు వారిదేనని అన్నారు.విద్యార్థులు శ్రద్ధతో చదువుకోవుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భూమారెడ్డి మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో అన్నదాతలు ఆగామాగం

**గంగారం, డిసెంబర్ 6 (జనంసాక్షి):**మండలంలో పలుచోట్ల వర్షం పడి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం తడిసి ముద్ద అయింది. గంగారం మండలం కోమట్లగూడెం కేంద్రంలో శుక్రవారం ఉదయం కురిసిన వర్షానికి కాటినగరం గ్రామ శివారులో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది. దాదాపు మండలం లో 70 శాతం పైగా వరి పంటలు కోసి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు రైతులు ట్రాక్టర్ల ద్వారా తరలించారు.అయితే మండలంలోని కొన్ని గ్రామాల్లో ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవటంతో కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తరలించి ఆరబెట్టి వారం రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు కొనుగోలు ప్రారంభించక పోవడంపై రైతన్నలు ప్రభుత్వంపై మండిపడుతు న్నారు. అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి, పంట పండించిన రైతులకు వర్షం ఇబ్బంది కలిగిస్తుంది రైతులు తమ వేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ వడ్లను కొనుగోలు చేయాలని కోరారు. వరి పంట కోసే సమయంలో కురిసిన వర్షంతో అంతా పంట నేలపాలయింది. కురిసిన అకాల వర్షం రైతులకు ఎంతో నష్టం చేకూర్చిందని, ఇప్పటికే దిగుబడులు లేక అతలాకుతలం అవుతున్న రైతులకు ఈ వర్షం మరింత కృంగదీస్తుంది. పత్తి, వరి పంటలు సేద్యం చేసే సమయంలో భారీ వర్షాలు కురిసి పంట ఎదుగుదల లేకపోవడం పత్తి చేలలో గడ్డి ఏపుగా పెరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత

◆ ప్రజా సంఘాలు. ప్రజా ప్రతినిధులు



**బచ్చన్నపేట,(జనంసాక్షి):** ప్రపంచానికే ఆదర్శమైన అటువంటి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం భారతీయుల అందరి బా ధ్యత అని బచ్చన్నపేట మండలం ప్రజా సంఘాలు. ప్రజా ప్రతినిధులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విశ్వజ్ఞాని వర్ధంతి సందర్భంగా పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వేచ్ఛ. సమానత్వం. హక్కుల కోసం పోరాడిన వ్యక్తి ఉన్నాడు అంటే అది ఒక అంబేద్కర్ అని అన్నారు. ఈరోజు ప్రపంచ దేశాలు అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరిస్తు న్నందుకు మనమెంతో గర్వపడాలని కోరారు. ప్రతి ఒక్కరి ఇంటిలో భగవద్గీతబైబిల్. కురాన్ తోపాటు రాజ్యాంగం చదవాలని చదివినప్పుడే మానవ విలువలు తెలుస్తాయని అన్నారుఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు.ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలు మరువలేని

◆ ట్రాన్స్కో డి ఈ రాంబాబు



**స్టేషన్ ఘన్పూర్, డిసెంబర్ 06 , (జనంసాక్షి) :**డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలు మరు వలేనివని ట్రాన్స్కో డి ఈ రాంబాబు అన్నారు. డివిజన్ కేంద్రంలోని సబ్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం గబ్బేట సుధాకర్ డాక్టర్ అధ్యక్షతన బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డిఈ రాంబాబు మాట్లాడుతూ అంబేద్కర్ పేద, బడు గు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఎంత గానో కృషి చేశారని అన్నారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా మేదలాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ రణధీర్ రెడ్డి, ఐఎన్టిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నీలం ఐలేష్, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డివిజన్ అధ్యక్షుడు గబ్బెట సుధాకర్, ఏఈలు లక్ష్మీ నారాయణ, రమేష్, ఉద్యోగులు యాదగిరి, అన్వర్ పాషా, శ్రీధర్, రాజేందర్, పెద్దిరెడ్డి, రామ్, సందీప్, రాజయ్య, డాన్ సురేష్, రాజు, రామాచారి పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు



**స్టేషన్ ఘన్పూర్, (జనంసాక్షి) :** చిల్పూర్ మండలంలోని ఫతేపూర్ గ్రామంలో ఇటీవల భీమగొని కొమురయ్య మృతి చెందడం జరిగింది.పార్లమెంట్ కోకన్వీనర్ ఇనుగాల యుగంధర్ రెడ్డి గ్రామంలోని భీమగోని కొమురయ్య కుటుంబాన్ని పరా మర్శించారు. బిజెపి పార్టీ జిల్లా నాయకుడు గుగులోత్ మధునాయక్ తరపున మృతుడి కుటుంబానికి 25 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. గ్రామ నాయ కులు గుగులోత్ చందర్, కొర్ర రాములు, గూగులోతు బిక్షపతి, రాహుల్, దేవానంద్, రమేష్, బిక్షపతి, తది తరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలి





**సిర్పూర్ టి, డిసెంబర్ 6 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని సిర్పూర్ టి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి సందర్శించి పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, రిజిస్టర్లు, నిత్యవసర సరుకులు నాణ్యత లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. వంట చేసే సమయంలో నాణ్యత గల నిత్యవసర సరుకులను, తాజా కూరగాయలను వినియోగించాలని, కాలం చెల్లిన వాటిని వినియోగించినట్లయితే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నిరంకుశ పాలనలో ఛిద్రమౌతున్న పాలకుర్తి బతుకు చిత్రం

◆ **బిజెపి ఛార్జ్ షీట్ ఆవిష్కరణ**



**పెద్దవంగర, డిసెంబర్ 06(జనంసాక్షి):** కాంగ్రెస్ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సకుటుంబ సపరివార నిరంకుశ కులతత్వ పాలనలో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని బిజెపి మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము గౌడ్ పెద్దవంగర మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో పై బిజెపి విడుదల చేసిన ఛార్జ్ షీట్ కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా పాల్గొని ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అసెంబ్లీ లో మాట్లాడిన ప్రతి అంశం వారి వ్యక్తిగత లాభపేక్ష తప్పితే అభివృద్ధి పట్ల నిబద్ధత శూన్యం అన్నారు. ఇచ్చిన హామీలు చెన్నూర్ రిజర్వాయర్ నిర్మాణం, నూతన రేషన్ కార్డుల పెన్షన్ ల మంజూరి ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం తాగునీరు సదుపాయం కల్పన వంటి భూటకపు హామీలతో పాటు పెద్దవంగర మండలంలోని వివిధ గ్రామాలలోని అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తానని మోసం చేయడం జరిగింది.

నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు, గ్రామీణాభివృద్ధికి ప్రతి గ్రామపంచాయతీ ఏటా 25 లక్షల కేటాయింపు, మినీ టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటు వంటి అంశాలతో అధికారంలోకి వచ్చి నేటివరకు ఎలాంటి పనులకు ప్రతిపాదనలు పంపకపోవడం శోచనీయమని అన్నారు. ప్రశ్నించిన వారిని కేసులు పెట్టడం పరిపాటిగా మారిందని అన్నారు ఛార్జ్ షీట్ –1 తరువాత స్థానిక సమస్యలపై ఇదే ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి షోషల్ మీడియా కో కన్వీనర్ కట్టాజ్ భాస్కర్ నాయకులు కోట కుమార్ పనికరి యాకయ్య సుమన్ సాయికుమార్ అన్వేష్ పవన్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్ బాల్ బేస్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు

# నలుగురు ఉప్పరపల్లి హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

◆ **విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్నను అభినందించిన హెచ్ఎం ఉపాధ్యాయులు**



**చెన్నరావు పేట, డిసెంబర్ 06(జనంసాక్షి):** వరంగల్ ఓ సిటీలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్జిఎఫ్ఐ అండర్ 17 సాఫ్ట్ బాల్ బాల, బాలికల పోటీలలో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు కల్లెపు హరిప్రియ, బదావత్ ప్రశాంత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు వరంగల్ జిల్లా స్థాయి సీనియర్స్ బేస్ బాల్ పోటీల్లో 9వ తరగతి విద్యార్థులు ఆర్. స్పందన, డి.అక్షిత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు. రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు ఈ నెల 7,8,9 తేదీలలో ఆర్మూర్‌లో జరుగుతాయని, రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలు జగిత్యాల జిల్లాలో ఈ నెల 7,8,9 తేదీలలో జరుగుతాయని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు స్పందన, అక్షిత, హరిప్రియ, ప్రశాంత్ వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న లను ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, బాలాజీ రావు, ఉదయ్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి, జి సుందర్, కె.మాధవి, వర్ధల్లి సతీష్ కుమార్, రమాదేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్ క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర లు అభినందించారు.

# దళిత రత్న అవార్డు గ్రహీత యాదగిరికి ఘన సన్మానం



**స్టేషన్ ఘన్పూర్,(జనంసాక్షి) :** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత, రాష్ట్ర దళిత నాయకులు కలకోలా యాదగిరిని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ డాక్టర్ తాటికొండ రాజయ్యతో పాటు దళిత సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, అంబేద్కర్ సంఘాలు, ఎమ్మార్పీ ఎస్ సంఘాలు దళిత రత్న అవార్డు గ్రహీతను ఘనంగా సన్మానించడం జరిగినది. డాక్టర్ బాబా సాహెబ్ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర దళిత నాయకుడు కలకల యాదగిరి మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ భారత రాజ్యాంగం ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన మేధావి బాబా సాబ్ అంబేద్కర్ అని కొనియాడారు. జన్మించిన రోజే జ్ఞానం వచ్చిన రోజు అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు బహుజనులకు రాజ్యాధి కారం కొరకు అహర్నిశలు కష్టపడి హక్కుల కొరకు, బహుజనుల కొరకు, రాజ్యాధికారం కావాలనే ఆంక్షతో వారు ఎనలేని కృషి చేసినారని కొని ఆడినారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించాలి



**బోథ్ డిసెంబర్06(జనంసాక్షి):** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి అని బోథ్ మండల విద్యాధికారి పోశెట్టి అన్నారు. శుక్రవారం మండలంలోని దన్నూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులతో పాటు పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యపై మంచి ఫలితాలు సాధించేలా ఇప్పటినుంచే చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. ఆయన వెంట పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రావుల శంకర్, ఉపాధ్యాయులు సవిత, స్వప్న, సారిక, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావికి ఘన నివాళులు

# అర్పించి ప్రజా పాలకునికి పాలభిషేకం

◆ **కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి**



**బచ్చన్నపేట డిసెంబర్ 6 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు విశ్వ జ్ఞాని .ప్రపంచ మేధావి. భారతరత్న. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించిన అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా ప్రజలందని సుభిక్షంగా కాపాడుతున్న ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డకి పాలాభిషేకం చేశామని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచానికే భారత రాజ్యాంగం దిక్సూచి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని సంవత్సర కాలంలో అందరూ ప్రజా పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రిని దీవిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. గ్రామ శాఖ అధ్యక్షులు. యూత్ కాంగ్రెస్ నాయకులు. మహిళలు. అధిక సంఖ్యలో కార్యకర్తలు. అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**కాటారం, డిసెంబర్ 6 (జనంసాక్షి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని కాటారం మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగ పడే విధంగా ఉండాలన్నారు లక్షలాది జీవితాల్లో అర్థవంతమైన మార్పును తీసుకొచ్చి వారి జీవితాలలో వెలుగులు నింపారని, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి దేశ ప్రజలు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షుడు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీటూరి మహేష్, మాజీ ఎంపీటీసీలు మహేష్ రవీందర్రావు, జాడి మహేశ్వరి, కొట్టే ప్రభాకర్, చీమల రాజు, కామిడీ వెంకటరెడ్డి, సింగిరెడ్డి మధుకర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు అయిత శకుంతల, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడిఎఫ్ జిల్లా కన్వీనర్ గా జన్ను అజయ్



**నల్లబెల్లి, డిసెంబర్ 06 (జనంసాక్షి):** తెలంగాణ దళిత ఫెడరేషన్ వరంగల్ జిల్లా కన్వీనర్‌గా నారక్కపేట గ్రామానికి చెందిన జన్ను అజయ్ ని నియమించినట్లు తెలంగాణ దళిత ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ కుక్కమూడు అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ తెలంగాణ దళిత ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు దబ్బేట శ్రీనివాస్ ఆదేశాల మేరకు నియమించి నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

◆ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపల్లి బాబు



**చెన్నరావు పేట,(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపల్లి బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో సిపిఎం నెక్కొండ, చెన్నారావుపేట, పర్వతగిరి ఏరియా కమిటీ సభ్యుల సమావేశం పరికి మధుకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఈసంపల్లి బాబు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని అన్నారు,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, బస్సులను పెంచడంలో విఫలమైందని అన్నారు,మిగతా నాలుగు గ్యారెంటీలు నామమాత్రంగానే ఉన్నాయని, ప్రజా సమస్యలు పరిష్కరించంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, ప్రజా పోరాటాలకు కమ్యూనిస్టు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి నమిండ్ల స్వామి,కమిటీ సభ్యులు మొగలోజు శారద, మాదాసి యాకూబ్,మొగిలి జనార్దన్ రెడ్డి,ఏనుగుతల నరేష్,జిల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు పట్టణ కాంగ్రెస్ ఘన నివాళి



**పరకాల, డిసెంబర్ 6 (జనంసాక్షి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి హాజరయ్యారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్లు అందించిన గొప్ప మహనీయుడని రాజకీయవేత్తగా , న్యాయ కోవిదుడుగా అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, అభివృద్ధి ఫలాలు అందాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని, ఆయన స్ఫూర్తితో అందరం పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,కౌన్సిలర్లు మడికొండ సంపత్,మడికొండ శ్రీను, గొట్టే రమేష్,బొమ్మ కంటి చంద్రమౌళి ,ఈర్ల చిన్ని,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు సగం వాటా ఇవ్వాలి



**రాయపర్తి,డిసెంబర్06(జనంసాక్షి):** జనాభాలో బీసీలు 65 శాతం ఉన్నారని అన్నింటిలోనూ బీసీలకు సగం వాటా ఇవ్వాల్సిందేనని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి బొట్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీ కుల గణన చేపట్టాలని జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని అలాగే బడ్జెట్లో కూడా బీసీల సంక్షేమానికి సగభాగం కేటాయించాలని,బీసీ మహిళల కోసం సప్లైన్ నిర్వహించాలని,బీసీ విద్యార్థుల రియంబర్స్మెంట్ మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ గురుకులాలకు పాఠశాల కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు నిమ్మల రాజు,అశోక్, ధర్మారపు సందీప్,తొగరి యాకయ్య,బస్వరెడ్డి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళి

**సిర్పూర్ టి డిసెంబర్ 7 (జనంసాక్షి):**రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సిర్పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం వద్ద జెండా ఎగురవసి, ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు ఘన నివాళి అర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మహర్ సంఘం మండల అధ్యక్షుడు నగరాడే రాజు, టి దేవి దాస్, గౌరవ అధ్యక్షులు దుర్గం శివరాం, దుర్గం విక్రం, దుర్గం తిరుపతి, దుర్గం వసంతరావు, రామ్ టైంకి పత్రు, సంజయ్, తులసిరామ్, సునీల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు,

## అల్లూరి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



పర్వతగిరి డిసెంబర్ 06 (జనంసాక్షి) పర్వతగిరి మండలకేంద్రలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని అల్లూరి యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ ఎంపిటిసి మాట్లాడుతూ డిసెం బరు 6న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 68 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది అన్నారు. మాజీ వార్డు మెంబర్లు నాగుల కుమారస్వామి, చీదురు తిరుపతి, పీసారి వెంకటస్వామి, ఎడెల్లి ప్రదీప్, మాడుగుల పరుష రాములు,నాదారపు యాకయ్య, అక్కల రాజు, నీరటి సంపత్, కొప్పు సంపత్, నీరటి రాజశేఖర్, చీదురాల ప్రకాష్ ,చీదురాల అశోక్,చెన్నూరి భిక్షపతి, సమ్మయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబాన్ని పరమాసించిన

# మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్



**పర్వతగిరి డిసెంబర్ 06 (జనంసాక్షి):** పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ బోట్ల కనక రాజు తల్లి మరణించగా విషయం తెలువగానే వెళ్లి బాధిత కుటుంబని పరమశించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్. కనకరాజు కుటుంబానికి పార్టీపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, సీనియర్ నాయకులు సునీల్ రావు, బొట్ల వెంకటేశ్వర్లు, ఉద్యమకారుల పోరం అధ్యక్షులు చల్ల వెంకన్న, మహిళ నాయకురాలు ఎండి సుల్తానా,బోట్ల వీరస్వామి, చిన్న పెల్లి ఎల్లయ్య, వెంకన్న, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పోలీసుశాఖలో హోంగార్డుల పనితీరు ప్రశంసనీయం

◆ ఆర్మడ్ రిజర్వు అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(జనంసాక్షి):**పోలీసు శాఖలో హోంగార్డుల పనితీరు ప్రశంసనీయమని ఆర్మడ్ రిజర్వు అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్ అన్నారు. ఎస్పి కిరణ్ ఖరే గారి ఆదేశాలతో హోంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ శ్రీవివాస్ హాజరై మాట్లాడారు. పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హోంగార్డులు అందిస్తున్న సేవలు కొనియాడదగినవని అన్నారు. విధినిర్వహణలో హోంగార్డ్‌లు అంకిత భావంతో సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో బాధ్యతయుతమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ, తమ కుటుంబ పరిరక్షణ కూడా చూసుకోవాలని హోంగార్డులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, రత్నం, ఆర్ఎస్సై సురేందర్ రెడ్డి, పోలీసు అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, జిల్లా హోంగార్డులు పాల్గొన్నారు.

# మీాజ దండే విఠల్-మాధవిలత పెళ్ళి రోజున ప్రత్యేక పూజలు



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా , ఎం.ఎల్.సి, దండే విఠల్-మాధవి లత వివాహ వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం రోజున పెంచికల్ పేట్, మండలంలోని కాళీక దేవి, ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ. క్రిష్ణ, సముద్రాల. రాజన్న, శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్. దాసరి. చంద్రమౌళి, మాజీ ఉపసర్పంచ్ తెలిగే, రమేష్, ప్రభాకర్, కొల్లిపాక. శ్రీనివాస్, డోకే. బాపూజీ, మేకల. రాకేష్, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల అరెస్టు అన్యాయం

◆ గంధ మల్ల నరేందర్



**బచ్చన్నపేట,(జనంసాక్షి):** మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశికి రెడ్డి అక్రమ అరెస్టులకు నిరసనగా ట్యాంక్ బండిపై నిర్వహించే నిరసన కార్యక్రమానికి బయలుదేరుతున్న మమ్మల్ని ముందస్తుగా అరెస్ట్ చేయడం అన్యాయమని బిఆర్ఎస్ బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు గంధ మల్ల నరేందర్ అన్నారు. అరెస్టు అయిన వారిలో బచ్చన్నపేట మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి. టౌన్ ఇన్చార్జి కర్రె సురేష్. దేవర కొండ క్రాంతి. కర్నాల వేణుగోపాల్. వడ్డేపల్లి యాకం రెడ్డి తదితరులు ఉన్నారు.

## సీఎం కప్‌పై స్కూల్ పీఈటీలతో సమీక్ష సమావేశం



**జైపూర్ (జనంసాక్షి)** :మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా ముఖ్యమంత్రి కప్ పై స్కూల్ పీఈటీలతో మండల అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి కప్‌కు విద్యార్థులను సన్నద్ధం చేయాలని పీఈటీ లకు తెలిపారు. క్రీడలు ఏడో తారీఖు నుండి పదో తారీకు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నిర్వహిస్తారని తెలిపారు .ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని తెలిపారు .జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారని సమీక్షా సమావేశంలో తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మండల రెవిన్యూ అధికారి వనజారెడ్డి, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపూరావు,మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు



రాయపర్తి,డిసెంబర్ 6(జనంసాక్షి): భారత రాజ్యాంగ ప్రదాత,న్యాయ కోవిదుడు,రాజనీతిజ్ఞుడు,సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను సందర్శించిన విద్య కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వరరావు

**స్టేషన్ ఘన్పూర్, డిసెంబర్ 06 , (జనంసాక్షి) :**మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, పాఠశాల పరిధిలో ని అంగన్వాడి కేంద్రాలను, భవిత కేంద్రాన్ని తెలంగాణ విద్యా కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ పీ ఎల్ విశ్వేశ్వర రావు సందర్శించారు.అనంతరం విద్యార్థినిలతో కలిసి బ్రేక్ ఫాస్ట్ పూర్తి చేసి పాఠశాల పరిసరాలను తరగతి గదులను పరిశీలించారు, ప్రార్థన సమయంలో విద్యార్థి నిలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఏ, 30 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విద్యా కమిషన్ ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కమిషన్ కు ఆకునూరి మురళి రిటైర్డ్ ఐఏఎస్ చైర్మన్ గా ఉన్నారని, నాతో పాటు చారురుగొండ వెంకటేష్, జోష్ణ శివారెడ్డి సభ్యులుగా ఉన్నారని అన్నారు.తెలంగాణలో శిశువిద్య నుంచి యూనివర్సిటీ విద్య వరకు సమగ్ర విధానాల రూపకల్పన, మౌలికమైన మార్పులు తీసుకురావడమే ఈ కమిషన్ లక్ష్యమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో ప్రీ ప్రైమరీ విద్య నుండి ఉన్నత విద్య వరకు ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యా బోధన, నైపుణ్యమైన శిక్షణ, ఉపాధికల్పన కోసం అందరికీ జీవితకాల



అభ్యాసనా న్ని ప్రోత్సహించి విద్యలో నూతన సంస్కరణలు తీసు కురావడానికి జిల్లాలలో పర్యటనలు నిర్వహిస్తున్నామని మా ఈ పరిశీలన అంశాలను తెలంగాణ ప్రభుత్వా నికి నివేదిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారి విక్రమ్, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి రవీందర్, ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా అధికారిని ప్రేమకళ, జిల్లా వెల్ఫేర్ అధికారిని ఫ్లోరెన్స్, ఏఎంఓ శ్రీనివాస్, సిఎంఓ నరసిం హారావు, ఏఎస్ఓ రమేష్, జిసిడిఓ గౌసియా బేగం, ఏపీవో శ్రీధర్, డిసిసిబి సెక్రటరీ చంద్ర బాను, ఏసీజీ రవి కుమార్, ఎంఈఓ కొమురయ్య, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయుడు సంపత్, ప్రధానోపా ధ్యాయులు రాజు, ఉపాధ్యాయులు రవి కుమార్, శ్రీకాంత్, ప్రవీణ్, రాజు, ఎంఆర్సి సిబ్బంది గిరి, సునీత మహాత్మ జ్యోతి రావ్ పులే రెసిడెన్షియల్ పాఠశాల, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్టేషన్ ఘన పూర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఆంగన్ వాడి కేంద్రాలటీచర్లు సునీత,రాణి పాల్గొన్నారు.

## లోనవెల్లి పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్



సిర్పూర్ టి డిసెంబర్ 7(జనంసాక్షి):సిర్పూర్ టి మండలంలోని లోనవెల్లి గ్రామంలో జెడ్,పి,ఎస్,ఎస్ పాఠశాలను శుక్రవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి సందర్శించారు, ఈ సంద ర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. 10వ తరగతి విద్యార్థులను ఆంగ్లంలో అడిగిన ప్రశ్నకు జవాబు రావడంతో సంతోషం వ్యక్తంచేశారు. విద్యార్థు చక్కగా చదువుకొని విద్యావంతులుగా కావాలని కొనియాడారు. అనంతరం పాఠశాల పిల్లలతో కలిసి భోజనం చేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, డిఆర్డిఏ, రామలకృష్ణ, ఎంఈవో వేణుగోపాల్,ఏపీఓ చంద్రయ్య, పంచా యతీ కార్యదర్శులు తిరుపతి, నాగేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

**మంచిర్యాల ప్రతినిధి, (జనంసాక్షి):**మంచిర్యాల జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్ ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్ట మధుకర్ లు పూల మాలవేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. భారతదేశానికి ఒక దిశ నిర్దేశాన్ని సూచించిన మహానుభావుడని బహుముఖ ప్రజ్ఞాశాలి బహుభాషా కోవిదుడని పేర్కొన్నారు . నిర్మలమైన మనసుతో భారత రాజ్యాంగాన్ని రాసేటప్పుడు బడుగు బలహీనవర్గాల పేద ప్రజలకు అన్ని విధాలుగా ప్రభుత్వ పథకాలు అందేలా ప్రతి పేదవాడు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందేలా రాజ్యాంగాన్ని రాశారని తెలిపారు. ప్రభుత్వాలు పేదవాడిని ఇంకా పేదవాడుగనే చేస్తున్నారని ఇప్పటికైనా నిజమైన పేదవారిని గుర్తించి వారికి విద్య వైద్యం ఉచితంగా అందించినప్పుడే డాక్టర్ బాబాసాహెబ్ కోరుకున్నట్టుగా సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు.



ఆయన ఎప్పుడూ తన కుటుంబం కోసం ఆలోచించలేదని తన భారత దేశ ప్రజల కోసం నిరంతరం ఆలోచించి పరితపించేవాడని అతడు రాసిన భారత రాజ్యాంగాన్ని అన్ని దేశాల వాళ్ళు గౌరవించి మార్గదర్శకంగా తీసుకుంటున్నారని ఇది మనకు చాలా గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గజ్జలి లక్ష్మణ్ రాష్ట్ర కార్యదర్శి దేవరపల్లి మధుబాబు ప్రకాష్ మనోజ్ ప్రభాకర్ పాల్గొన్నారు

## ఐలమ్మ విగ్రహాన్ని పార్లమెంటులో ఏర్పాటు చేయాలి

**పాలకుర్తి, డిసెంబరు 6(జనంసాక్షి):** తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారు వరంగల్లో సీపీఐ (ఎం-ఎల్) లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్యకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆ ఫౌండేషన్ ప్రధానకార్యదర్శి చిట్యాల మంజుల.



సంధ్యారాణి మాట్లాడారు. వీరనారి చాకలి ఐలమ్మ పోరాట చరిత్రను భావి తరాలకు తెలిపేలా సీబీఎస్ఈ కేంద్ర సిలబస్ లో చేర్చాలని, అదే విధంగా ఐలమ్మ, వర్ధంతిలను కేంద్ర ప్రభుత్వం అధికారింకగా నిర్వహించాలని కోరారు. ఐలమ్మ కుటుంబ సభ్యులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని లిబరేషన్ పార్టీకి ఇద్దరు పార్లమెంటు సభ్యులు ఉన్నారని ఈ అంశాన్ని ఎంపీల దృష్టికి తీసుకెళ్లి ఇతర పార్టీల ఎంపీల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా దీపాంకర్ భటాచార్య చొరవ చూపాలని వారు కోరారు. ఐలమ్మ చరిత్రను జాతీయస్థాయిలో ప్రాచుర్యం కల్పించేందుకు లిబరేషన్ పార్టీ కృషి చేస్తుందని దీపాంకర్ భట్టాచార్య తెలిపారు.

# అట్టహాసంగా బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 06 (జనంసాక్షి):** సమ సమాజ నిర్మాణ దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శుక్రవారం క్యాతనపల్లి మునిసిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. రామకృష్ణాపూర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, సింగరేణి సిహెచ్పీలో, మాల మహానాడు పట్టణ అధ్యక్షులు నల్లాల మురళి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశంలో రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3, ఈ దిశగా వారి దార్శనికత, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం చూపిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రేవెల్లి ఓదెలు, జిలకర మహేష్, బోయినపల్లి అనిల్ రావు, నాయకులు అలుగుల సత్తయ్య, జక్కన బోయిన కుమార్, రామిడి లక్ష్మీకాంత్, చంద్ర కిరణ్, మనీ, వెంకటేష్, సిహెచ్పి అధికారులు ఎస్ ఈ చంద్రమౌళి ,డివైఎస్ఈ జాకీర్ హుస్సేన్, సూపర్వైజర్లు గంగాధర్, చంద్రు,మురళీకృష్ణ అసోసి



యేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ హరి రామకృష్ణ, రాములు, కుమార్, కిరణ్, జోగేష్, తిరుపతి, మాల మహానాడు జిల్లా గౌరవ అధ్యక్షులు బైరిమల్ల మొగులయ్య, కార్యదర్శి శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు శ్రీధర్, భత్తుల మీనయ్య, మురళి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

**మంగపేట, డిసెంబర్06(జనంసాక్షి):** మండల కేంద్రంలోని వైయస్సార్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువ జన సంఘం మండల అధ్యక్ష, కార్య దర్శులు బసారికాని హరికృష్ణ అధ్యక్షతన ఘనంగా డా.బాబాసాహెబ్ అం



బేద్కర్ 69వ వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ' నా పుట్టుక నా చేతిలో లేదు కానీ నా చావు నా చేతిలో ఉంది అని ప్రకటించి హిందూ మతంతో కూడిన బౌద్ధాన్ని స్వీకరించారు. 1956 డిసెంబర్లో బౌద్ధ మతాన్ని వీడి మానవియ విలువలతో డిసెంబర్ 6 తుది శ్వాస విడి చారు అని తెలిపారు. అంబేద్కర్ సామాజిక,ఆర్థిక, రాజకీయ అంతరాలపై లక్ష పేజీల సాహి త్యాన్ని మనకు అందించినా బహుముఖ ప్రజ్ఞాశాలి అంబేద్కర్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల సీనియర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, గుమ్మడి సోమయ్య, పచ్చ శేషగిరిరావు, బండ జగన్మోహన్ రెడ్డి, మాసిరెడ్డి వెంకటరెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌలం వెంకటేశ్వర్లు, ఏంపెల్లి సమ్మయ్య, ఏంపెల్లి వీరాస్వామి, బోడ బుర్రయ్య, కస్ప ముకుందం పాల్గొన్నారు.

# అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఏ రేవూరి

పరకాల, డిసెంబర్ 6(జనంసాక్షి):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సంగెం మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వారిని స్మరించుకొని వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు ఎలా అందాలో గొప్ప నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.డా బి ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారానే రిజర్వేషన్లు పొందుతున్నామని అన్నారు. వారు



చూపిన స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

## పులి దాడిలో గేదె మృతి



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనంసాక్షి :**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండలంలోని చీలపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం లేగ దూడను పులి హతమార్చింది. మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో గేదెల సమూహం మేత మేస్తుండగా గుట్ట సమీపంలోని కొత్తగూడ గ్రామ అటవీ శివారు పరిసర ప్రాంతలో పు[illegible] చేసి హత మార్చింది. గ్రామానికి చెందిన జెల్ల నాగేష్ చెందిన గేదె మృతిచెందగా అటవీశాఖ వీటి అధికారి సంతోష్, సెక్షన్ అధికారి తిరుపతి, వైల్డ్ లైఫ్ టైగర్ సిబ్బంది సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకున్నారు.

# ఆరు గ్యారంటీలు అరవై ఆరు మోసాలు

- కాంగ్రెస్ మోసపూరిత ప్రభుత్వం
- బీజేపీ రాష్ట్ర నాయకుడు మార్తినేని దర్మారావు

**పాలకుర్తి, డిసెంబర్ 06(జనంసాక్షి):** గత ఎన్నికల్లో ఆరు గ్యారంటీల పేరుతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అరవై ఆరు మోసాలతో పాలన చేస్తుందని, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర క్రమ శిక్షణా కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు విమర్శించారు. శు క్రవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలను మోసం చేసిందని, మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో లేగ రామ్మోహన్ రెడ్డితో కలిసి ము ఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ సమాజాన్ని నమ్మించిన కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. అతి తక్కువ కాలంలో ప్రజా వ్యతిరే కతను మూట కట్టుకున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్ప మరొకటి లేదన్నారు, పింఛన్లు, రేషన్ కార్డులు, నిరుద్యోగ భృతి, ఇంది రమ్మ ఇండ్లు లాంటి పదకాలు 100 రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చి, చేయి దులుపు పందని విమర్శించారు, అదేవిధంగా యువతకు స్కిల్ డెవలప్మెంట్, వ్యవసాయ కూలీలకు రూ. 12000, రైతు భరోసా, మహిమలను రూ. 2500 లాంటి పదకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు, చదువుకునే విద్యార్థినులకు స్కూటీలను ఉచితంగా అంద



చేస్తామని అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిం దని విమర్శిం చారు. రాష్ట్ర వ్యాప్తంగా చార్జీషీట్లు, నిరసన ర్యాలీలు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి ఒక ఎమ్మెల్యే ఉంటే, పాలకు ర్తిలో ఇరు ఎమ్మెల్యేలు ఉన్నారని అన్నారు. వీరిద్దరూ ప్రజల బాదలను పట్టించుకోవడంలేదని విమర్శించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయ కుడు లేగ రామ్మోహన్రెడ్డి. దుబ్బ రాజశేఖర్, దొంగరి మహేందర్, కోటేశ్వరరావు, సోమన్న, కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్, మా రం రవి, కడుదుల నిరంజన్ రెడ్డి, ఉపేందర్, సుధాకర్, పెనుగొండ సోమేశ్వర్, పబ్బ సంతోష్ , తదితరులు ఉన్నారు,

# పట్టణ ప్రాంతాల అభివృద్ధియే ద్వేయంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు

- తొర్రూర్ మున్సిపాలిటీ నీ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా
- నూతన వాహనాలను ప్రారంభించిన -ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి

**తొర్రూరు టౌన్, డిసెంబర్ 6 (జనంసాక్షి):** తొర్రూర్ పట్టణంలో 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి కొనుగోలు చేసిన ఇరవై మూడు లక్షల యాభై వెయ్యిలా నిధులతో రెండు ట్రాక్టర్లు, పద్నాలుగు లక్షల నలభై నాలుగు వెయ్యిలతో కొనుగోలు చేసిన డోజర్,నూతన వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యు రాలు శ్రీమతి హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టణ ప్రాంతాల అభివృద్ధియే ధ్యేయంగా పని చేస్తున్నారని, తొర్రూర్ మున్సిపాలిటీనీ తెలంగాణ రాష్ట్రంలో మోడల్ మున్సిపాలి టీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే యశశ్విని ఝా న్సీ రెడ్డి తెలిపారు .పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకా లను ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచం



ద్రయ్య, వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు దొంగరి రేవతి, గజానంద్, తునం రోజా, బిజ్జాలా మాధవి, కోఆప్షన్ సభ్యులు, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, అధికారులు, నియోజకవర్గ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గణపురం మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- రూ.18 కోట్ల నిధులతో నాలుగు లైన్ల రోడ్డు పనులకు బురకాయల గూడెంలో రెండు దేవాలయాలకు శంకుస్థాపనలు

**గణపురం,డిసెంబర్ 6(జనంసాక్షి):** రానున్న రోజుల్లో గణపురం మం డల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని భూపాలపల్లి ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం గణపురం మం డల కేంద్రంలో రూ. 18 కోట్ల నిధులతో గాంధీనగర్ జంక్షన్ నుండి గణపురం మండల కేంద్రం మీదుగా జంగాలపల్లి వరకు నాలుగు లైన్ల రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అదేవిధంగా బుర్రకాయల గూడెం గ్రామంలో రెండు దేవాలయాలకు రూ. 10 లక్షలతో శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న 10 సంవత్సరాల కాలంలో గణపురం మండల కేంద్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదనికాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక గణపురం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపి స్తానని ఎమ్మెల్యే అన్నారు. రానున్న రోజుల్లో గాంధీనగర్ నుండి జంగా లపల్లి వరకు ఫోర్ లైన్ రోడ్లు నిర్మించి సెంట్రల్ లైటింగ్ సిస్టం ను ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే గండ్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్,



పంచాయతీ సెక్రటరీ విజేందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్. కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, మాజీ వైస్ ఎంపీపీ విడుదినేని అశోక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, కట్కూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోనాల రాజమౌళి, ఓరుగంటి కృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీల్లో మొదటి స్థానం నిలిచిన కల్లెడ ఆర్డిఎఫ్ విద్యార్థి శ్రావణి

**పర్వతగిరి, డిసెంబర్ 06 (జనంసాక్షి):** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న మాన్యశ్రీ భీంరావ్ అంబేద్కర్ గారి వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని శ్రీ అంబేద్కర్ యువజన సంఘం పర్వతగిరి.నిర్వహించినటువంటి వ్యాసరచన పోటీలో మొదటి స్థానంలో నిలచిన ఆర్డిఎఫ్ కల్లెడ విద్యార్థిని శ్రీ డి శ్రావణి 10 వ తరగతి విజేతగా నిలిచినటువంటి విద్యార్థికి అభినందనలు తెలిపిన ఆర్డిఎఫ్ కల్లెడ హై స్కూల్ కరస్పాండెంట్ అశోక చారి ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాస్ అసిస్టెంట్ ప్రధానోపాధ్యయులు మహేందర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం.




కమ్యూనిటీ భవన ప్రారంభోత్సవ

# ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**పరకాల,(జనంసాక్షి):**పరకాల నియోజక వర్గ పరిధిలోని 16వ డివిజన్ గొర్రెకుంట హరిహర ఎ స్టేట్‌లో నిర్మించిన బ్రహ్మణ కమ్యూ నిటీ హాల్ ను శనివారం రాష్ట్ర ఐ టి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రా రంభించనున్న నేపథ్యంలో ఏర్పా



ట్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి , నగర మేయర్ గుండు సుధారాణి ,కమిష నర్ డా.అశ్విని తానాజీ వాకడే లు శుక్రవారం క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లను పరిశీలించి సమర్ధ వంతంగానిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పని చేయాలి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- మండల యూత్ అధ్యక్షునిగా ఎన్నికైన వెంకటేష్ కు సన్మానం

**గణపురం, డిసెంబర్ 6(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వ పథకాలను ప్రజ ల్లోకి తీసుకువె ళ్లాలని పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు అన్నారు. మండల కేంద్రానికి అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వచ్చిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన గణపురం మండల కేంద్రానికి చెందిన పెండ్యాల వెంకటేష్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ పోటీలో తనకు యువతి,యువకులు, విద్యా ర్థిని,విద్యార్థులు అండగా నిలిచి గొప్ప విజయాన్ని అందించారని తెలిపారు. ఈ విజయం గణ పురం మండల యువతి,యువకుల విజయమేనని నిత్యం వారి సేవలో నిమగ్నమవుతానని వెంకటేష్ ముదిరాజ్ తెలిపారు. గెలుపుకు సహకరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి ప్రత్యేక కృత˘జ్ఞతలు తెలియజేశారు.

# సింగరేణిలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

**భూపాలపల్లి,(జనంసాక్షి):** ఈ రోజు బాబాసాహెబ్ డా. బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతి కార్య క్రమాన్ని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ స్తుల వెల్ఫేర్ అసోషియేషన్, భూపాలపల్లి వ్యవస్థాపక ఉపా ద్యక్షులు యం.వి.రావ్ ఆద్వ ర్యం స్థానిక బిఆర్ అంబేద్కర్



స్టేడియంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదటగా నీలి జెండాను భూక్యా మోహన్, డెప్యూటీ మేనేజర్ పంచశీల జెండాను గడిపే చక్రపాణి, వైస్ ప్రెసిడెంట్ లూ ఆవిస్కరి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఇంచార్జ్ జనరల్ మేనేజర్ టి.వెంకట రామ రెడ్డి అంబేద్కర్ విగ్రాహానికి గజమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డా. బి.ఆర్. అంబేద్కర్ అణగారిన వర్గాలకు చేకూర్చిన ప్రజోజనాలన్ ఈ వివరించారు.ఈ కార్య క్రమం లో పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి , సీనియర్ ఎకౌంట్స్ ఆఫీసర్ సంకినేని గణే ష్, ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోషియేషన్ బ్రాంచ్ సెక్రటరీ డి. సంజీవరావు, మండల శ్రీనివాస్, ఒరమ్ లక్ష్మణ్ మల్లేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలు



**మహాదేవపూర్,(జనంసాక్షి):**మండలంసూరారం చౌరస్తాఅంబేద్కర్ కూడలివద్ద శుక్రవారం నాడు అంబేద్కర్ గారి 68వ వర్ధంతిని తూడిచెర్ల దుర్గయ్య.అధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమాన్నికి జయశంకర్ భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు తులసిమహేష్ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తూడిచెర్ల దుర్గయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని భారతదేశంలో ఓటు హక్కును అందరికీ కల్పించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనిహిందూ కోడ్ బిల్లు తీసుకొచ్చి మహిళలందరికీ సమాన హక్కులు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించినగొప్పమహా నుభావులు అంబేద్కర్ అనిఅన్నారు. ఈ కార్యక్రమం దుర్గంబాలమల్లు బందేల కిష్టయ్య పొట్లపల్లి రవికుమార్ దేవులపల్లి కృష్ణ. తలారి రవిసాగర్ మీసాల రాములు. జిల్లేల సమ్మయ్య. పూల్యల వెంకటేష్ .చేన్నూరి రాజబాపు .కోయ్యల రాజబాపు. పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారాన్ని అందించాలి

◆ **జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య**



**చిట్యాల, డిసెంబర్ 6 (జనంసాక్షి):** అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని నాలుగవ అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య ఆకస్మికంగా తనిఖీ చేసి, చిన్నారులతో కలిసి భోజనం చేసి వారి ఆరోగ్యం, పౌష్టిక ఆహారంపై దృష్టి పెట్టాలని అంగన్వాడీ టీచర్ కు పలు సలహాలు సూచనలు చేశారు .అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు .ఆరోగ్యం, వారి మౌలిక అవసరాలపై మరింత శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, ఆయా పద్మ తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

◆ **మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్**



**నిర్మల్, డిసెంబర్06,(జనంసాక్షి):** భారత రాజ్యాంగ నిర్మాత,అట్టడుగు వర్గాల భాగ్యవిధాత యావత్ జాతికి నిత్య స్ఫూర్తి ప్రధాత,భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నిర్మల్ పట్టణంలోని ధర్మసాగర్ మినీ ట్యాంక్ బండ్‌పై ఉన్న ఆ మహనీయుని విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ దళిత సంఘ నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించిన ,మహానేత,ప్రతీ ఒక్కరికీ ఆదర్శం ఆయన చూపిన బాటలో మనందరం ముందుకు నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు,పలువురు ఉన్నారు.

### బాధిత కుటుంబానికి ఎల్ఓసీ చెక్కు

# అందజేసిన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావ్



**నిర్మల్ డిసెంబర్06,(జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని వార్డ్ నెంబర్ 17 అస్రా కాలనీకి చెందిన నజీమా ఖానమ్ అనే మహిళ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెకు ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 2 లక్షల ఎల్ఓసీ చెక్కును బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు శుక్రవారం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. చెక్కు అందజేసేందుకు కృషిచేసిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వజిద్ అహ్మద్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీంరెడ్డి, నాయకులు సభ కలీం, మహమ్మద్ ఫిరోజ్ ,మజర్,శ్రీనివాస్ ,గాజుల రవి కుమార్ తదితరులున్నారు.

# లోనవెల్లి పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్





**సిర్పూర్ టి డిసెంబర్ 7(జనంసాక్షి):** సిర్పూర్ టి మండలంలోని లోనవెల్లి గ్రామంలో జెడ్,పి,ఎస్,ఎస్ పాఠశాలను శుక్రవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి సందర్శించారు, ఈ సంద ర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. 10వ తరగతి విద్యార్థులను ఆంగ్లంలో అడిగిన ప్రశ్నకు జవాబు రావడంతో సంతోషం వ్యక్తంచేశారు. విద్యార్థు చక్కగా చదువుకొని విద్యావంతులుగా కావాలని కొనియాడారు. అనంతరం పాఠశాల పిల్లలతో కలిసి భోజనం చేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, డిఆర్డిఏ, రామకృష్ణ, ఎంఈవో వేణుగోపాల్,ఏపీఓ చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు తిరుపతి, నాగేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు,

# గత మూడు రోజులుగా ప్రధాన డిమాండ్లతో రిలే నిలహార దీక్షలు

◆ **ధర్మ సమాజ పార్టీ అధ్యక్షులు కొత్తూరు రవీందర్**




**భూపాలపల్లి, డిసెంబర్ 6 (జనంలసాక్షి):** గత మూడు రోజులుగా ప్రధాన డిమాండ్లతో రిలే నిరాహార దీక్షలు, ధర్మ సమాజ పార్టీ జయశంకర్ భూపాలల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రంలో పేద,మధ్య తరగతి వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ ఈ బీసీ ప్రజలకు "విద్య,వైద్యం, ఉపాధి,భూమి,ఇల్లు"సాధనకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ లకు , మండల కేంద్రాల్లోని ఎమ్మార్వో లకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ, ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేనందున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ధర్మ సమాజ్ పార్టీ రిలే నిరాహార దీక్షలు చేపట్టింది.. ధర్మ సమాజ్ పార్టీ ప్రధానమైన డిమాండ్లు: ప్రజలందరికి నాణ్యమైన ఉచిత విద్యను అందించాలి , ప్రతి గ్రామంలో అత్యాధునికమైన స్కూల్ కాలేజ్‌ని నిర్మించాలి, ప్రజలందరికీ ఉచిత నాణ్యమైన వైద్యాన్ని అందించాలి.ప్రతి గ్రామంలో ఆధునిక హాస్పిటల్‌ని నిర్మించాలి. ప్రజలందరికీ వారి అర్హతను బట్టి ఉపాధిని అందించి చేతినిండా గౌరవ ప్రదమైన పనిని కల్పించాలి. అర్హులైన వారి అందరికీ సాగునీటి సౌకర్యం తో ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలి. అర్హులైన వారి అందరికి 200గజాల స్థలంతో 4గదుల ఇల్లుని నిర్మించి ఇవ్వాలి అని ధర్మ సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి ,శీలపాక నాగరాజ ,చిట్యాల మండల కార్యదర్శి రత్న రమేష్ ,మండల కన్వీనర్ గుండ్ల ఓంకార్, టౌన్ నాయకులు బండారి దశరథం ,మోకిడి అశోక్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్పస్వామి సాముహిక అభిషేకాలు



**నర్సంపేట. డిసెంబర్ 6.(జనంసాక్షి) :** నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామికి ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా సాముహిక అభిషేకాలు నిర్వహించారు.శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో ట్రస్ట్ కమిటీ అధ్యక్షుడు సైఫా సురేష్ అధ్యక్షతన నిర్వహిస్తున్న 24వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా దేవాలయంలో అభిషేకం,పడిపూజ దాత వంగేటి పద్మావతి గోవర్ధన్ అయ్యప్పస్వామికి అష్టభిషేకాలు చేశారు.దాత గోవర్ధన్ గుప్తా సూచన మేరకు ఆలయ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా హాజరైన మాలదారులు,భక్తులు,మహిళలతో అభిషేకాలు చేయడానికి ప్రకటించడంతో సామూహిక అష్టాభిషేకాలు కన్నుల పండుగగా చేపట్టారు.ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా ఆలయ ట్రస్టు బాధ్యులు దాతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల పూజల మహోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న మహా అన్నప్రసాద కార్యక్రమం శుక్రవారం నాటికి 23 వ రోజుకు చేరుకున్నది.కాగా అన్నప్రసాద దాతలుగా వంగేటి పద్మావతి గోవర్ధన్,మట్టపల్లి అమృతమ్మ జగ్గారావు,జంగాల పద్మ విశ్వనాథం, భూక్య రజిత రమేష్,బగ్గి అనూష రాజు, బానోతు అనూష రవిలు ఉన్నారు.అయ్యప్పస్వామికి అభిషేకాలు జరుగుతున్న నేపథ్యంలో బజన మండలి బాధ్యులు మంచోజు కళ్యాణరాముడు,సురేష్ ఆధ్వర్యంలో ఆలపించిన అయ్యప్పస్వామి భజనలు భక్తులను,మాలాదారులను ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీలు,శ్రీరాముల శంకరయ్య,చకిలం కృష్ణమూర్తి, బండారుపల్లి చెంచారావు,పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ వజినపెల్లి శ్రీనివాస్,ముఖ్య సలహాదారులు మాదారపు చంద్రశేఖర్, వంగేటి గోవర్ధన్, శ్రీరాం ఈశ్వరయ్య,దోమకుంట్ల నందయ్య,భూపతి లక్ష్మీనారాయణలు,ఆకుల ప్రభాకర్,దొడ్డ వేణు,మల్యాల రాజు, సింగిరికొండ వేణుగోపాల్,రావుల సతీష్,పిన్నం రామనాథం,ఇరుకుల వీరలింగం,శ్రీరాముల కార్తీక్,ప్రచార కమిటీ బాధ్యులు భీరం నాగిరెడ్డి,రాజేంద్రప్రసాద్ రెడ్డి,కందుల శ్రీనివాస్ గౌడ్,మల్యాల వినయ్ కుమార్,గురుస్వాములు సంజీవరావు,యాదగిరి,భరత్ కుమార్,పూల శ్రీదర్,భీరం రవీందర్ రెడ్డి,ఆలయ సిబ్బంది దేశి రాము,మర్రి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజపాలన ప్రజా విజయోత్సవ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

◆ **డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి**



**జనగామ ప్రతినిధి, డిసెంబర్ 6(జనంసాక్షి):** తెలంగాణ ప్రజా పరిపాలన ప్రారంభమై రేపటికి సంవత్సరం కాలము ముగుస్తున్న సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం రేపు ఉదయం 10 గంటలకు జనగామ నెహ్రూ పార్కు ఏరియా నుండి బోనాలు, బతుకమ్మలు మరియు కోలాటం కళాకారులతో దాదాపుగా 3000 మందితో జనగామ బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరుగుతోంది. అలాగే ప్రజపాలన ప్రజా విజయోత్సవ సభ నిర్వహించడం జరుగుతోందన్నారు. కావున జనగామ నియోజకవ ర్గంలోని అన్ని మండలాల అధ్యక్షుల ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని అలాగే పట్టణంలోని వివిధ వార్డు అధ్యక్ష, కార్యదర్శులు అన్ని విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# 10 నుండి సమగ్ర శిక్షాభియాన్ ఉద్యోగుల నిరవధిక సమ్మె

◆ **సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సహదేవ్ రాజయ్య**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఈ నెల 10 నుండి సమగ్ర శిక్షాభియాన్ ఉద్యోగుల ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు పూనుకుంటున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రేగుల సహదేవ్, కంకల రాజయ్యలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా అధికారులను కలిసి సమ్మె నోటీసు ఇవ్వడంతో పాటు, పోలీసు అధికారుల పర్మిషన్ తీసుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్ పాషా అధ్యక్షతన ప్రత్యేక సమావేశంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రేగుల సహదేవ్, కంకల రాజయ్యలు మాట్లాడుతూ విద్యాశాఖ-సమగ్ర శిక్షా అభియాన్ లో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఏడాది తమకు ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. ఉద్యోగ భద్రత లేకుండా నిజ జీవితంలో అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని, భీమా సౌకర్యం కల్పించాలని, విద్యాశాఖ నియమకాలలో వెయిటేజ్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల వేణు, సంఘం జిల్లా భాద్యులు ఆడెపు చంద్రకళ, మారం మహేందర్, సత్యనారాయణ, వేణు, నరేష్ కుమార్, రాజు సుదర్శన్, కనకలక్ష్మి, హరీష్, మల్లికార్జున్,తిరుపతి పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళులు




**పరకాల, డిసెంబర్ 6 (జనం సాక్షి):** అంబేద్కర్ సెంటర్లోని విగ్రహానికి పూల మాల వేసి వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నివాళులు అర్పించారు. అంబేద్కర్ విలువల కోసం మనం నిత్యం శ్రమించాలని సూచించారు.

**చిట్యాల డిసెంబర్ 6 (జనంసాక్షి) :** బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు సరిగొమ్ముల రాజేందర్, డిఎస్పి మండల అధ్యక్షులు పర్ల పెల్లి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య, ధర్మసమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, బొట్ల ఆనందం ,గురుకుంట్ల కిరణ్ ,గుర్రపు తిరపతి, కనకం తిరుపతి, దాసారపు నరేష్, పాముకుంట్ల చందర్, కామిడీ రత్నాకర్ రెడ్డి, నేరెళ్ల సమ్మయ్య, రత్నాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**బచ్చన్నపేట డిసెంబర్ 6 ( జనం సాక్షి) :** బచ్చన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జంగిటివిద్యనాథ, మండల యూత్ అధ్యక్షులు ఎద్దు హరీష్ పట్టణ అధ్యక్షులు మహాత్మ చారి ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

**గంగారం డిసెంబర్ 6 (జనం సాక్షి) :** ఎమ్మార్ పియస్ గంగారం మండల అధ్యక్షులు మెంతినీ సురేష్ మరియు మండల కమిటీ.ఉపాధ్యాయ ఆటో యూనియన్ ఆధ్యర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్ పీయస్ మండల అధ్యక్షులు మెంతినీ సురేష్, ఎమ్మార్ పిఎస్స్ గంగారం మండల అధ్యక్షులు మెంతినీ సురేష్ అధికార ప్రతినిధి దార చిరంజీవి ఆర్గనైజర్ పరికా కిరణ్ ఉపాధ్యక్షులు మెంతినీ వెంకన్న రామస్వామి, యాకయ్య దార రామస్వామి యూత్ నాయకులు స్టాలిన్ పాల్ దాస్.ఆటో యూని యన్ సభ్యులు ఎమ్. డి అజీమ్ చారి రాజు, తదితరులు పాల్గొన్నారు.







# ములుగు జిల్లా కలెక్టర్‌పై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పోలురాజు**



**ములుగుప్రతినిధి, డిసెంబర్ 06(జనం సాక్షి) :** ఈనెల 05 వ తేదీ గురువారం రోజున ములుగు జిల్లా కలెక్టర్‌పై ఒక పత్రికలో ప్రచురించిన కథనం అందులో ఉపయోగించిన అనుచితమైన వ్యాఖ్యలు మనస్సు నొప్పించే విధంగా రాసిన బాషా పదాలకు నిరసనగా శుక్రవారం జిల్లా టిఎన్జివోస్, టిజివోస్ మరియు ఇతర సంఘాల ఆధ్వర్యంలో తేదీ 06.12.2024న ఉదయం 10.30 గంటలకు కలెక్టర్ కార్యాలయం ఆవరణలో అత్యవసర ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జివోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు మాట్లాడుతూ, కలెక్టర్ అనునిత్యం ములుగు జిల్లాలో ప్రజా సమస్యలపై పోరాడుతూ, ఉద్యోగులతో, అధికారులతో జిల్లా ప్రజలతో అందుబాటులో ఉంటూ అభివృద్ధి పథంలో ములుగు జిల్లా అను ముందుకు నడిపిస్తున్న తరుణంలో, పత్రికలో రాసిన విషయాలు మా మనసును బాధించాయని జిల్లా పాలనాధికారి మీద చేసిన అసభ్యకరమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ఉద్యోగస్తులందరి తరపున డిమాండ్ చేశారు. భాషను వాడుతున్న ఆ పత్రిక విలేకరిపైన క్రిమినల్ కేసులు చట్టాపరమైన కేసులు పెట్టాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటన జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ.మహేందర్ జి, ఎ రాజ్ కుమార్ ఏవో, తాసిల్దార్ విజయభాస్కర్, ఎంపీడీవో ఆర్ రామకృష్ణ, టీజీవో జిల్లా కార్యదర్శి జీవన్ కుమార్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, నాలుగో తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు గుగులోతు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నాయకులు బైండవర్



**రాయపర్తి, డిసెంబర్ 6(జనంసాక్షి):** హైదరాబాద్ లో హరీష్ రావు,పార్టీ ఎమ్మెల్యే లను అక్రమ అరెస్ట్ కు వ్యతిరేకంగా రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనకు వెళ్లకుండా రాయపర్తి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా పోలీస్ స్టేషన్లో బైండోవర్ చేసిన రాయపర్తి పోలీస్ లు.బైండోవర్ అయిన వారిలో...బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్,మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి,మండల పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు అశ్రఫ్ పాషా,మండల పార్టీ నాయకులు చందు రామ్,ఉబ్బని సింహాద్రి,ఎండీ మన్నాను తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ కేంద్రాన్ని పరిశీలించిన డీఎంహెచ్‌వో


**ములుగుప్రతినిధి, డిసెంబర్ 06(జనంసాక్షి) :** ములుగు మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మల్లంపల్లి, పందికుంట ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ఆకస్మిక తనకి చేశారు. ఈ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వారికి, అర్హులైన వారందరికీ, సికిల్ సెల్ పరీక్షలు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. అన్ని జాతీయ కార్యక్రమాల్లో లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం చేస్తే, శాఖ పరమైన చర్యలు ఉంటాయని సిబ్బందికి తెలిపారు. తరువాత అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి సాం మరియు మామ్ పిల్లల గురించి ఆరా తీసి అంగన్వాడీ పిల్లలకు బాలా మృతం వంటి పోషకాహార ఆహారాన్ని అందించాలని, పోషకాహార ప్రాముఖ్యతపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఆరోగ్యవంతులైన పిల్లలుగా తీర్చిదిద్దాలని అంగన్వాడి టీచర్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తల్లి ఆరోగ్యం, పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రసాద్, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు పట్టుదలతో చదవాలి..

**సిడబ్ల్యూసి సభ్యులు కజాంపురం దామోదర్**

**భీమదేవరపల్లి డిసెంబర్ 06(జనం సాక్షి) :** విద్యార్థులు పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని మోటివేషనల్ , హనుమకొండ సి.డబ్ల్యు.సి సభ్యులు కజాంపురం దామోదర్ అన్నారు. భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన వికాస శిక్షణ' కార్యక్రమంలో ముఖ్య వక్తగా హాజరై ప్రసంగిస్తూ చదువుతోపాటు, సంస్కారం, మంచి అలవాట్లు, క్రమశిక్షణ ఉన్నతమైన వ్యక్తిత్వానికి ఎంతో అవసరమైనవని తెలిపారు. విద్యార్థుల ఆలోచనలు ఉన్నతంగా, పోటీతత్వంతో ఉండాలని అన్నారు. విద్యార్థులు పాఠశాలదశనుండే ఉన్నతంగా ఎదగాలంటే విద్య ఒక ఉన్నతమార్గమని విద్యార్థులందరూ విద్యపట్ల ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకూడదని అన్నారు. విద్యతోపాటు ఉత్తమవ్యక్తిత్వానికి మూలమైన సంస్కారం, వినయం, విధేయతలు, సత్ప్రవర్తన కలిగి ఉండాలని అన్నారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నిర్వహించబడిన ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, అధ్యక్షతవహించగా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహాయ కార్యదరర్శి మార్క రవీందర్, లక్ష్మీ నారాయణ, పాఠశాల స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.తేరాల యుగంధర్, కార్యదర్శి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# మహిళలు ఆదాయ అభివృద్ధి సాధించడానికి ప్రాజెక్టును ఉపయోగించుకోవాలి

**సెర్ప్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్**

చెన్నరావు పేట డిసెంబర్ 06 (జనం సాక్షి) : ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా సాధికారత దినోత్సవం పురస్కరించుకుని చెన్నారావుపేట మండలంలో మహిళా సంఘాల సభ్యులు ఆనంద ఉత్సాహాల మధ్య మహిళలు సాధించిన విజయాలను తెలియ జేసుకుంటూ మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు వచ్చిన సెర్ప్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మహిళలు ఆదాయ అభివృద్ధి సాధించడానికి ఎన్నో రకాల కార్యక్రమాలను ప్రాజెక్టు చేపడుతుందని పూర్తిస్థాయిలో వినియోగించు కోవాల్సిందిగా, తద్వారా అభివృద్ధి పథంలో ముందుకు నడవాల్సిందిగా మహిళలకు పిలుపునిచ్చారు.మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ మాట్లాడుతూ ప్రాజెక్టు పరమైన అంశాలలో మండల స్థాయి సిబ్బంది సహకారంతో మహిళలకు రకరకాల ప్రాజెక్టులను అందించడంలో జిల్లాలో ముందు వరుసలో ఉన్నామన్నారు.

# సేవాలాల్ సేన ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాలు ఆవిష్కరణ

**ప్రజా రగ్ జోళ్ యాత్రను విజయవంతం చేయండి**



**భూపాలపల్లి, డిసెంబర్ 6 ( జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ,లచ్చిరం తండా లో ,భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ ఆదేశాల మేరకు ,టౌన్ అధ్యక్షులు భానోత్ నరేష్ నాయక్ ఆధ్వర్యంలో ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడటం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడతగా నిర్వహించే ,ప్రజా రగ్ జోళ్ యాత్ర తొమ్మిది జిల్లాలలో చేపట్టడం జరిగింది. అందులో భాగంగానే భూపాలపల్లి జిల్లా లో నిర్వహించనున్నారు . భూపాలపల్లి జిల్లాలో ఉన్న చుట్టుపక్కల తండాల నుండి మండలంలో ఉన్న అన్ని తండాల నుండి లంబాడి బిడ్డలు అధిక సంఖ్యలో తరలివచ్చి, ప్రజా రగ్ జోళ్ యాత్ర ను విజయవంతం చేయవలసిందిగా కోరారు. సేవాలాల్ సేన పోరాట ఫలితంగా సాధించుకున్న విజయాలు చాలా ఉన్నాయని, ఆయన ఇప్పటికీ ఇంకా సాధించుకోవాల్సిన చాలా ఉంది అని మాట్లాడుతూ ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగే ప్రజా రగ్ జోళ్ యాత్రను విజయవంతం చేయవలసిందిగా కోరారు ,అలాగే టౌన్ ఉపాధ్యక్షులుగా బానోత్ సంతోష్ నాయక్ ను, కార్యదర్శి గా శ్రీకాంత్ నాయక్ ను, నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బానోతు సమ్మయ్య నాయక్, బానోత్ వెంకటేష్ నాయక్, శ్రీకాంత్, బిక్షపతి, వసురం, బానోతు సారయ్య , అజ్మీర్ రమేష్, సంతోష్, రాకేష్, అజ్మీరా సురేష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.